తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
నల్లగొండ - సూర్యాపేట
యాదాద్రి భువనగిరి
NALGONDA-SURYAPET
YADADRI BHUVANAGIRI
శనివారం, 12 అక్టోబర్ 2024




# కుల, మత భేదాలకి తావు లేకుండా అందరికి నాణ్యమైన విద్య

## యంగ్ ఇండియా రెసిడెన్సియల్ స్కూల్ శంఖుస్థాపనలో సిరిసిల్ల రాజయ్య



తిరుమలగిరి అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి) : ప్రజా ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకి అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలతో విద్యను భోదిస్తుందని రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య అన్నారు. శుక్రవారం తిరుమలగిరి మండలం తొండ గ్రామం లో యంగ్ ఇండియా ఇంటిగ్రెటెడ్ రెసిడెన్సియల్ స్కూల్ నిర్మాణ పనులకు ముఖ్య అతిధిగా

మిగతా 2లో..





# కోటీశ్వరుల పిల్లల మాదిరిగానే పేద పిల్లలకు నాణ్యమైన విద్య

300 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలకు శంకుస్థాపన

5 వేల కోట్లతో 28 నియోజక వర్గాలలో మొదటి విడత నిర్మాణం

- అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే 70 వేల మందికి ఉద్యోగాలు
- రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ
- 2లక్షలకు పైబడి ఉన్న మిగిలిన రైతులకు త్వరలోనే రుణమాఫీ
- 30 వేల కోట్ల రూపాయలతో రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణం
- ఎస్ ఎల్ బి సి ద్వారా 4లక్షల ఎకరాలకు సాగున సాగునీరు
- నవంబర్లో ముఖ్యమంత్రి చేతుల మీదుగా మెడికల్ కళాశాల ప్రారంభం
- ప్రజలకు అభివృద్ధి పథకాలు అమలు చేయడమే తన ధ్యేయం
- రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

కోటీశ్వరుల పిల్లల మాదిరిగానే పేద పిల్లలకు నాణ్యమైన విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను కట్టిస్తున్నదని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.శుక్రవారం ఆయన జిల్లా కేంద్రానికి సమీపంలో ఉన్న గంధం వారి గూడెం వద్ద 300 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల పైలన్ ఆవిష్కరించి ,ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఇంగ్లీష్ ,తెలుగు మీడియంలలో పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.ఈ పాఠశాలల్లో ఎస్సీ ,ఎస్టీ, బీసీ మైనారిటీ పిల్లలందరూ కులమతాలకు అతీతంగా చదువుకోవచ్చని తెలిపారు.ఈ పాఠశాలల్లో చదువుతోపాటు అన్ని వసతులు ఉంటాయని, ప్లే గ్రౌండ్స్ ఏర్పాటు చేస్తున్నామని,క్రీడల వల్ల మానసికంగా విద్యార్థులు ఎదుగుతారని చెప్పారు.

ప్రజా జోతి ప్రతినిధి /నల్గొండ

ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల శంకుస్థాపనతో తెలంగాణకు ఒక రోజు ముందుగానే దసరా పండుగ వచ్చిందని అన్నారు. 5000 కోట్ల రూపాయల వ్యయంతో రాష్ట్రంలోని 28 నియోజకవర్గాలలో మొదటి విడతన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సిల్ పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. నల్గొండలో చేపట్టిన ఇంటెగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణాన్ని 8 నెలల్లో పూర్తి చేస్తామని అన్నారు. పేదవానికి చదువు చెప్పిస్తేనే కుటుంబంతో పాటు,రాష్ట్రం, దేశం బాగుపడుతుందని, అందువల్ల పేదలందరూ తమ పిల్లలను ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. 25 ఎకరాల సువిశాల ప్రదేశంలో ఈ పాఠశాలలను చేపట్టడం జరిగిందని, రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో ఇలాంటి పాఠశాలలు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన

మిగతా 2లో..

# 'బెల్టు' తీసేదెవరు...!

## గ్రామాల్లో బెల్ట్ షాపుల జోరు.. ఏరులై పారుతున్న మద్యం

నిడమనూరు,అక్టోబర్11(ప్రజాజ్యోతి): నాగార్జునసాగర్ నియోజకవర్గంలోఅన్ని పల్లెల్లో బెల్ట్ షాపుల దందా జోరుగా సాగుతోంది. దసరా పండుగ ముందే గ్రామాలకు మద్యం తరలింపుతో స్వాగతం పలుకుతూ...భారీ ఎత్తున ఆటోలో తరలిస్తున్నారు.పల్లెలు,మారుమూల గ్రామాలు రాత్రింబవళ్లు మత్తులో జోగుతున్నాయి.పల్లెల్లో బెల్ట్ షాపుల దందా జోరుగా సాగుతోంది. పల్లెలు,మారుమూల గ్రామాలు రాత్రింబవళ్లు మత్తులో జోగుతున్నాయి. గ్రామాలు, తండాల్లో పుట్టగొడుగుల్లా బెల్ట్ దుకాణాలు వెలుస్తున్నాయి.



- మాముల మత్తులో ఎక్సైజ్ శాఖ అధికారులు !!!
- దసరా పండుగ ముందే..గ్రామాలకు ఆటోల్లో మద్యం తరలింపు..!!!
- గ్రామాలల్లో బెల్ట్ షాపుల్లో బాటిల్ కు రూ.40చొప్పున అధిక ధరలకు విక్రయాలు
- పట్టించుకోని ఎక్సైజ్ శాఖ...???

5లో



ప్రజాజ్యోతి

శనివారం, 12 అక్టోబర్ 2024

## కుల, మత భేదాలకి తావు లేకుండా అందరికి నాణ్యమైన విద్య

మొదటిపేజీ తరువాయి..



తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేలు, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమం స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ రాజయ్య మాట్లాడుతూ కుల మత భేదాలకు తావు లేకుండా అందరికి ఒకే చోట నాల్గవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు నాణ్యమైన విద్యను అందించుటకు ప్రభుత్వం నియోజకవర్గానికి ఒక్కటి చొప్పున యంగ్ ఇండియా ఇంటిగ్రెటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ లను ఏర్పాటు చేసిందని అన్నారు. సమాజం అభివృద్ధి కావాలంటే విద్య,వైద్యం అందరికి అందాలని, విద్య తో ఏదైనా సాదించవచ్చుని అది మనిషి ఆరోగ్యంగా ఉంటేనే సాధ్యమవుతుందాన్నరు. స్థానిక శాసన సభ్యులు మందుల సామేలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏ పథకం ప్రవేశపెట్టిన వెంటపడి తుంగతుర్తి నియోజకవర్గానికి తీసుకొస్తారని అన్నారు. పునాది కాల్వ ద్వారా తాగు,సాగు నీరు అందించి కరువు లేని ప్రాంతంగా తీర్చిదిద్దుతారని ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ తెలిపారు. యంగ్ ఇండియా ఇంటిగ్రీటెడ్ రెసిడెన్సియల్ పాఠశాలలో విద్యార్థులని చేర్పించి ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగపర్చుకోవాలన్నారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గం లో తిరుమలగిరి మండలం తొండ రెవిన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 98 లో 18.33 ఎకరాలలో సుమారుగా 300 కోట్ల రూపాయలతో ఇంటిగ్రెటెడ్ పాఠశాల నిర్మాణం చేపట్టాపోతున్నామని ఈ నిర్మాణం రోడ్లు %డ% భవనాల శాఖ వారి ఆధ్వర్యంలో జరుగుతుందని తెలిపారు. ఈ పాఠశాలలో 2560 మంది విద్యార్థులు, 120 మంది ఉపాధ్యాయులు విద్యాభోదన చేస్తారని తెలిపారు. త్వరలో తుంగతుర్తి మండలం వెలుగుపల్లి లో ఇండస్ట్రీయల్ పార్కు ఏర్పాటు చేసి మన యువత అమెరికా వెళ్ళటం కాదు అమెరికా కంపెనీలే తుంగతుర్తికి తీసుకవచ్చి 4000 మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తానని అన్నారు. తిరుమలగిరి లో గత 30 సంవత్సరాలుగా వెంటాడుతున్న జూనియర్ కాలేజీ సమస్య ను తీర్చి కాలేజీని మంజూరు చేయనైనదని , మోత్కుర్ జూనియర్ కాలేజీ కి హాస్టల్ వసతి కల్పించనానని త్వరలో బస్ డిపో మంజూరు చేపిస్తానని , 5 చెక్ డ్యామ్ లు నిర్మించి రైతులు రెండు పంటలు సాగు చేసేలాగా చూసానని , తిరుమలగిరి హాస్పిటల్ లో మెరుగైన వైద్యం అందేలా కృషి చేస్తానని, పునాది కాల్వ కి ఎల్లంపల్లి నుండి నీరు తీసుకొచ్చానని ఇలా విద్య, వైద్య, నీటి పారుదల శాఖలకి సంబందించిన ఒక్కొక్క సమస్య ని పరిష్కరిస్తూ నియోజవర్గాన్ని అభివృద్ధి చేసుకుంటూ ప్రజల రుణాన్ని తీర్చుకుంటానని అన్నారు. నా జీవితంలో ఎన్నటికీ మర్చిపోలేనిది నియోజకవర్గ ప్రజలేనని ఒక్క సామాన్యుడిని అసెంబ్లీ కి పంపారని తెలిపారు. త్వరలో నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇల్లులు నిర్మించాపోతున్నామని, రోడ్లు లేని మారుమూల తండలకు రోడ్లు వేపించినానని అలాగే ఎస్ ఆర్ ఎస్ పి కాలువకి 27 కిలోమీటర్లు లైనింగ్ కొరకు 650 కోట్లు మంజూరు చేపించినానని తెలిపారు. నియోజకవర్గం లో 405 కోట్ల రూపాయల రైతు రుణమాఫీ చేయటం జరిగిందని తమ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని అన్నారు.

టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేకపోయిన పేద వారికి మంచి విద్య ని అందించుట కొరకు నియోజకవర్గానికి ఇంటిగ్రెటెడ్ రెసిడెన్సియల్ పాఠశాల ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి గారికి ధన్యవాదములు తెలుపుతూ ఈ పాఠశాలలో అంతర్జాతీయ స్థాయి లో విద్య భోదన చేయటంతో పాటు క్రికెట్, ఫుట్ బాల్ , బాస్కెట్ బాల్ ,టెన్నిస్ కోర్టులు ఏర్పాటు చేస్తూ క్రీడలకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తు ఓలంపిక్ లో గోల్డ్ మెడల్ తెచ్చేలాగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ప్రతి తరగతి గదిలో డిజిటల్ స్మార్ట్ బోర్డులు, 5 వేల పుస్తకాలతో లైబ్రరీ, 60 కంప్యూటర్లతో ల్యాబ్ ఉంటుందని అన్నారు. భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ. తొండ గ్రామానికి కేటాయించినందుకు గౌరవ ముఖ్యమంత్రి కి ధన్యవాదములు తెలుపుతూ పోరాడి తుంగతుర్తి నియోజవర్గాన్నికి పాఠశాలని తీసుకొచ్చిన ఎమ్మెల్యే మందుల సామెల్ ని అభినందనలు తెలిపారు. నియోజవర్గాన్ని అభివృద్ధిలో ముందు వరసలో ఉంచి నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకుంటానని తెలిపారు. ప్రభుత్వం చేసే మంచి పనులను ప్రజలకి తెలియపర్చుటానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ కమిషన్ సభ్యులు సుధీర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, అదనపు కలెక్టర్ బి ఎస్ లత,ఆర్ డి ఓ వేణు మాధవ్, తహసీల్దార్ హరిప్రసాద్ , ఆర్ %డ% బి ఈ ఈ సీతరామయ్య, డిఈ పద్మావతి, ఎఈ యుగేందర్, అధికారులు, మండల నాయకులు మున్సిపల్ చైర్మన్ శాగంటి అనసూయ రాములు ఎల్సోజు నరేష్, జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్, సంకేపల్లి కొండల్ రెడ్డి, కందుకూరి లక్ష్మయ్య, పేరాల వీరేష్, ధరావత్ జుమ్మిలాల్, కందుకూరి అంబేద్కర్, మరియు ముక్కాల అవిలమల్లు,యెల్లు అశోక్ రెడ్డి, చామకూరి శ్రీనివాస్ మరియు వివిధ మండలాల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కోటీశ్వరుల పిల్లల మాదిరిగానే పేద పిల్లలకు నాణ్యమైన విద్య

మొదటిపేజీ తరువాయి..

పది నెలల్లోనే 70 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చామని త్వరలోనే మరికొన్ని ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇవ్వనున్నామని చెప్పారు. రైతుల సంక్షేమంలో భాగంగా ఏకకాలంలో 2 లక్షల రూపాయలను రుణమాఫీ చేయడం జరిగిందని రెండు లక్షల కన్నా మించి రుణాలు ఉన్నవారి రుణాలు కూడా త్వరలోనే మాఫీ చేయనున్నామని మంత్రి వెల్లడించారు. తెలంగాణలో పేదవారికి రైతులకు అన్ని వర్గాల ప్రజలకు పూర్తిస్థాయిలో సంక్షేమ,అభివృద్ధి పథకాలను అమలు చేయడమే తన ధ్యేయమని అన్నారు. జిల్లాలో ఎస్ ఎల్ బి సి సొరంగం ద్వారా రెండు పంటలకు సాగునీరు అందించేందుకుగాను ఎస్ఎల్బీసీ టన్నల్ మిషన్ విడిభాగాలను





అమెరికా నుంచి తెప్పించి ఏర్పాటు చేస్తున్నామని ఎస్ ఎల్ బిసి ద్వారా శ్రీశైలంలో డెడ్ స్టోరేజీలో నీరున్నప్పటికీ సైతం నల్గొండ జిల్లాకు సాగునీరు అందుతుందని తెలిపారు. గత సంవత్సరం కరువు కారణంగా జిల్లాలో పంటలు పండలేదని, ఎస్ఎల్బీసీ పూర్తయితే రెండు సంవత్సరాలలో 4 లక్షల ఎకరాలకు సాగునీరందిస్తామని మంత్రి వెల్లడించారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎడమ కాల ద్వారా నీరు వదిలినప్పటికీ కాలువలలో చెట్లు,ముళ్ళపదలు,పూడిక కారణంగా చివరి వరకు సాగునీరు అందదన్న ఉద్దేశంతో తన సొంత నిధులు వెచ్చించి కాలువల్లో మరమ్మతులు చేపట్టడం జరిగిందని తెలిపారు. కృష్ణా నీటితో జిల్లాలోనిప్రతి ఎకరాకు సాగునీరు అందించి రైతుల కాళ్ళు కడిగినప్పుడే తన కల నెరవేరుతుందని అన్నారు. బ్రాహ్మణ వెల్లెముల ద్వారా సాగునీరు ఇచ్చేందుకుఇటీవలే 25 వేల కోట్ల రూపాయలను విడుదల చేయడం జరిగిందన్నారు. నల్గొండ జిల్లా కేంద్రంలో చేపట్టిన మెడికల్ కళాశాల పూర్తి చేసేందుకు 45 కోట్ల రూపాయలు మంజూరు చేయించడం జరిగిందని,పనులు పూర్తయ్యాయని,నవంబర్లో రాష్ట్ర ముఖ్యమంత్రి ద్వారా ప్రభుత్వ వైద్య కళాశాలను ప్రారంభించనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ ప్రభుత్వ వైద్య కళాశాల ద్వారా అన్ని రకాల ఆపరేషన్లు నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తామన్నారు. ఇండ్లు లేని పేదవారికి 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తామని రానున్న నాలుగున్నర సంవత్సరాలు అందరికీ అందుబాటులో ఉండడమే కాకుండా ,అన్ని ప్రభుత్వ అభివృద్ధి పథకాలను అందిస్తామని తెలిపారు. 30 వేల కోట్ల రూపాయల వ్యయంతో రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణాన్ని చేపడుతున్నామని ప్రజలే తన ప్రాణమని అన్నారు.

జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ పాఠశాలలు పేద విద్యార్థులకు ఒక గొప్ప వరం అని అన్నారు. మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల ద్వారా పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవచ్చు అని,2014 ముందు నల్గొండ లో ఎలాంటి అభివృద్ధిని చూడలేదని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా 12 కోట్ల రూపాయల వ్యయంతో జూనియర్ కళాశాలను కట్టించడమే కాకుండా 3 కోట్ల రూపాయలతో బొట్టుగూడా ఉన్నత పాఠశాల నిర్మాణానికి నిధులు ఇచ్చిన సంగతిని ఆయన గుర్తు చేశారు.

అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ మాట్లాడుతూ ఎస్సీ ,ఎస్టీ, బీసీ ,మైనార్టీ పిల్లలు ఇంటిగ్రెటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల ద్వారా నాణ్యమైన విద్యను, ప్రామాణిక విద్యను పొందాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం 20నుండి 25 ఎకరాల స్థలాన్ని కేటాయించి ఈ పాఠశాలలను చేపట్టడం జరిగిందని, నల్గొండ జిల్లాలో నల్గొండ ,మునుగోడు నియోజకవర్గాలలో మొదటి విడతన ఈ పాఠశాలల పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని వెల్లడించారు. పేద పిల్లలు ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లి డబ్బులు ఖర్చు పెట్టి చదివే స్తోమత ఉండదని అన్నారు. రోడ్లు, భవనాల శాఖ సూపరింటిండెంట్ ఇంజనీర్ సత్యనారాయణ రెడ్డి, డి ఈ గణేష్, జెడ్పిసిఓ ప్రేమ్ కరణ్ రెడ్డి ,జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు హాజరయ్యారు.

## రేగులగడ్డ పిఏసిఎస్ భవనం అకస్మిక తనిఖీ -నిడమనూరు పిఏసిఎస్ చైర్మన్ విరిగినేని అంజయ్య

నిడమానూరు,అక్టోబర్ 11(ప్రజాజ్యోతి): రేగులగడ్డ పిఏసిఎస్ భవనాన్ని నిడమనూరు పిఏసిఎస్ చైర్మన్ విరిగినేని అంజయ్య శుక్రవారం పరిశీలించారు

.అనంతరం ఆయన మాట్లాడుతూ నిడమనూరు పిఏసిఎస్ పరిధిలోని రేగులగడ్డ పిఏసిఎస్ భవనాన్ని గత కొద్ది సంవత్సరాలుగా నిరూపయోగం ఉండడంతో శిధిలావస్థకు చేరింది. శుక్రవారం రేగులగడ్డ పిఏసిఎస్ భవనాన్ని నిడమనూరు పిఏసిఎస్ నిధులతో మరమ్మతులు చేపట్టి భవనాన్ని పునఃప్రారంభం చేయాలని పిఏసిఎస్ చైర్మన్ విరిగిన అంజయ్య అన్నారు. రేగులగడ్డ పిఏసిఎస్ భవనానికి హద్దులు కేటాయించి భవనాన్ని ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. పిఏసిఎస్ నిధులతో వెంటనే ఆకస్మిక తనిఖీలు చేపట్టారు .ఈ విషయంపై చైర్మన్ వెంట పిఏసిఎస్ సీఈవో జానయ్య గౌడ్,డైరెక్టర్లు పిఏసిఎస్ సిబ్బంది గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు





## బీసీ కులగణనపట్ల రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం చారిత్రాత్మకం:లి జూకంటి ప్రవీణ్ కుమార్

రాజాపేట,అక్టోబర్ 11(ప్రజా జ్యోతి) తెలంగాణ రాష్ట్రం లో సమగ్ర కులగణన చేపట్టాడానికి రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు జి ఓ నంబర్ 18 ను విడుదల చేస్తూ సమగ్ర కులగణను ప్రణాళిక శాఖ ( ప్లానింగ్ డిపార్టుమెంట్ ) ద్వార 60 రోజుల్లో



చేపట్టాలని జీవో లో స్పష్టంగా పేర్కొంది . కాగా కులగణన పై రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి జీవో విడుదల చేయడం పట్ల బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు . బీసీల ఆకాంక్షలను గౌరవించి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల యావత్ బీసీ సమాజం స్వాగతిస్తుందన్నారు.

## రతన్ టాటా కు ఘన నివాళి

అనంతగిరి అక్టోబర్ 11( ప్రజా జ్యోతి) మండల పరిధిలోని వాయిల సింగారం గ్రామంలో ప్రముఖ పారిశ్రామికవేత్త భారతదేశ ముద్దుబిడ్డ దేశభక్తి కలిగిన వ్యక్తి రతన్ టాటా కి పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాజీ సర్పంచ్ వెంపటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ భరతజాతి గర్వించదగ్గ వ్యక్తి రతన్ టాటా అని ఉప్పు నుండి ఉక్కు వరకు టీ



నుండి ట్రక్కు వరకు ప్రముఖమైన వస్తు తయారీలో నాణ్యమైన వస్తువులను సమాజానికి అందించిన ఘనత టాటా దక్కిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ముఖద్వారమైన కోదాడ నియోజకవర్గంలో రతన్ టాటా విగ్రహ ఏర్పాటు కావాల్సిన ఖర్చులను భరిస్తానని ఇట్టి విగ్రహ ఏర్పాటుకు రాష్ట్ర మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి శాసనసభ్యురాలు పద్మావతి సహాయ సహకారాలు అందించి విగ్రహ ఏర్పాటు కావలసిన స్థలాన్ని కేటాయించాలని కోరారు. విగ్రహ ఏర్పాటుకు స్థానిక నాయకులంతా సమన్వయంతో కలిసి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొల్లు సుబ్బారావు,పగిడి రామారావు, బొర్రా నవీన్, చుండూరు కృష్ణారావు, గద్ద రఘుపతి, అల్లు నాగేశ్వర రావు, జంగిలి వెంకటేశ్వర్లు,చుండూరు నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## వెంపటిలో ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

తుంగతుర్తి అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి) తుంగతుర్తి మండలంలోని వెంపటి జిల్లా పరిషత్ ఉన్నత




పాఠశాలలో 2008-09 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు పాఠాలు నేర్పిన ఆనాటి ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు మేళ, తాళాలు, చప్పుళ్లతో సాంప్రదాయ పద్ధతిలో సభా స్థలానికి ఆహ్వానించారు. ఉపాధ్యాయులకు పుష్ప గుచ్చాలు అందజేస్తూ వేదిక పైకి సగౌరవంగా తీసుకెళ్లారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం ఆనందంగా ఉందని తెలిపారు. స్నేహితులందరూ ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఉపాధ్యాయులను విద్యార్థులు శాలువాలు, మెమెంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విజయదశమి అందరికి విజయాలు చేకూర్చాలి

జిల్లా ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు
జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్

ప్రజా జోతి ప్రతినిధి /నల్గొండ



విజయదశమి పండుగ పురస్కరించుకుని జిల్లా ప్రజలకు పోలీస్ శాఖ తరుపున శుభాకాంక్షలు తెలియజేస్తూ విజయదశమి అందరికీ అన్ని రంగాలలో విజయం చేకూర్చాలని జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఆకాంక్షించారు. శక్తికి ప్రతీకగా నిలిచే విజయాలను చేకూర్చే విజయదశమి పర్వదినోత్సవం అందరికి సుఖ సంతోషాలు కలిగించాలని ఆకాంక్షించారు. పోలీస్ శాఖలో ప్రతి అధికారి ప్రజా రక్షణలో ముందుంటూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తున్నారని అన్నారు.

## ఈ నెల14న జరిగే సభను విజయవంతం చేయాలి

### చైర్మన్ లకమాల మధుబాబు

ప్రజా జోతి ప్రతినిధి /నల్గొండ ఈనెల 14న జిల్లా కేంద్రంలోని టీఎన్జీవోభవన్లో జరిగే ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి సభను విజయవంతం చేయాలని జిల్లా చైర్మన్ లకుమాల మధుబాబు మాలలకు పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన జిల్లా కేంద్రంలోని మాల మహానాడు కార్యాలయం లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర కోకన్వీనర్ తాళ్లపల్లి రవి,ఎస్సీ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర కమిటీ,రాష్ట్ర చైర్మన్ జి చెన్నయ్య లు హాజరవుతున్నారని తెలిపారు. ఈ సభకు మాలలు,మాల ఉద్యోగస్తులు, యువకులు అంబేద్కర్ వాదులు, వర్గీకరణకు వ్యతిరేకులు, మాల మహానాడు మహిళా నాయకురాలు, మాల ప్రజాప్రతినిధులు,రాష్ట్ర జిల్లా డివిజన్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు అందరూ పాల్గొని సభను విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఎన్నమల్లఅనిల్,సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ నాగటి జోసఫ్, ఎస్సీ వ్యతిరేక పోరాట సమితి జిల్లా కో కన్వీనర్లు చింతపల్లి బాలకృష్ణ, నామ చక్రవర్తి,మాల మహానాడు జిల్లా ప్రచార కార్యదర్శి అన్ని మల్ల డిండి ప్రసాద్, మాల మహానాడు జిల్లా కార్యదర్శి అన్నిమల్ల లింగస్వామి లు పాల్గొన్నారు. అనంతరం ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నియోజకవర్గ కన్వీనర్లుగా నల్గొండ నియోజకవర్గ



కన్వీనర్ గా రొయ్య కిరణ్ కుమార్, నకిరేకల్ నియోజకవర్గ కన్వీనర్ గా ముదుసు బిక్షం,మునుగోడు నియోజకవర్గ కన్వీనర్ గా రెడ్డి మల్లబాబు లను నియమించారు.

## అమ్మవారి దయతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి:

### -అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి

హుజూర్ నగర్, అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి): అమ్మవారి దయతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి అన్నారు. హుజూర్ నగర్ పట్టణంలోని



సీతారాం నగర్ 25వ వార్డులో కొలువై ఉన్న కనకదుర్గమ్మ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా తొమ్మిదవ రోజు అమ్మవారి సన్నిధానంలో మహా అన్నదాన కార్యక్రమం శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ అన్నదాన కార్యక్రమాన్ని హుజూర్ నగర్ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి, 12వ వార్డు కౌన్సిలర్ సరితవీరారెడ్డి, 25వ వార్డ్ కంటెస్టెడ్ కౌన్సిలర్ సులువ నాగలక్ష్మి చంద్రశేఖర్ లు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2500 మందికి అన్నదానం నిర్వహించిన కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. అమ్మవారి దయవల్ల ఈ సంవత్సరం బాగా పంటలు పండాలని, ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని వారు ఆకాంక్షించారు. నవరాత్రులు రంగ రంగా వైభవంగా నిర్వహించిన కమిటీ సభ్యులు నిమజ్జన కార్యక్రమం కూడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా నిర్వహించాలని కమిటీ వారికి సూచించారు. అనంతరం విచ్చేసిన నాయకులను శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు పిల్లి శివ, చారుగుండ్ల వెంకటేశ్వర్లు, చక్రాల గోపి, దుంపల కార్తీక్, బడేటి లింగరాజు, గుండెబోయిన నవీన్, రామిశెట్టి అంజయ్య, రామిశెట్టి శ్రీనివాస్, చక్రాల గోపి, సాయి, బండి శీను, తెల్లబోయిన కోటేశ్వరరావు, పిల్లి భాగ్యమ్మ, నరసమ్మ, రమాదేవి, మీరా, జ్యోతి, దుంపల పిచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతోనే స్నేహభావం పెంపొందుతుంది - ఎస్సై అంతిరెడ్డి

చింతలపాలెం అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి) :- క్రీడలతో క్రీడాకారుల మధ్య స్నేహభావం మరింత పెంపొందుతుందని చింతలపాలెం ఎస్సై అంతిరెడ్డి అన్నారు. దసరా పండుగ సందర్భంగా చింతలపాలెం మండలంలోని పలు గ్రామాల్లో వినూత్న క్రీడలతో క్రీడాప్రోత్సాహికులు గ్రామస్తులను అలరిస్తున్నారు. ఉట్టి కొట్టడం, తాడు లాగటం, బండ ఎత్తటం, స్లో సైకిల్ తదితర వినూత్న క్రీడలతో ఆహ్లాదకర గ్రామీణ వాతావరణంలో గ్రామస్తులు దసరా పండుగను ఘనంగా జరుపుకుంటున్నారు. సరదా సరదాగా సాగే క్రీడా పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తున్నారు. క్రీడలో గెలుపొందడం లక్ష్యంగా కాకుండా గ్రామస్తులంతా కలిసి మెలిసి ఉండటానికి నిదర్శనంగా పోటీలు నిర్వహించడం విశేషం. చింతలపాలెం మండల కేంద్రంలో మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ను ఎస్సై అంతిరెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో శారీరక దారుఢ్యం తో పాటు మానసిక ప్రశాంతత కలుగుతుందన్నారు. క్రీడలపై ప్రతి ఒక్కరూ ఆసక్తిని పెంచుకోవాలన్నారు. అనంతరం క్రీడా నిర్వాహకులు మాట్లాడుతూ చింతలపాలెం లో దసరా పండగ వాతావరణం కలిగేలా క్రీడా పోటీలు ప్రారంభించామని, పండగ రోజున మండల స్థాయి స్లో బైక్ రేస్, త్రాడు లాగుట పోటీలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు.





ప్రజాజ్యోతి

శనివారం, 12 అక్టోబర్ 2024

## నవరాత్రుల సందర్భంగా అన్నదాన కార్యక్రమం

మిర్యాలగూడ, అక్టోబర్ 11,( ప్రజాజ్యోతి ):
మిర్యాలగూడ పట్టణంలోని నెహ్రూ నగర్ లో దుర్గ మాత నవరాత్రుల





సందర్భంగా శుక్రవారం కాంగ్రెస్ బీసీ సెల్ జిల్లా నాయకుడు శిఖిలంబట్ల ప్రవీణ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మిర్యాలగూడ టూ టౌన్ సిఐ పి. నాగార్జున హాజరయ్యారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్లు అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిషాసుర మర్దినిగా అమ్మ వారి దర్శనం

హుజూర్ నగర్ అక్టోబర్ 10(ప్రజా జ్యోతి)
స్థానిక స్వయంభు శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయం నందు దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం అమ్మవారు మహిషాసుర మర్దిని అలంకార రూపంలో భక్తులకు దర్శనమిచారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మాట్లాడుతూ ముక్కోటి దేవతల వేడుకోళ్లను ఆలపించి వారి ఆయుధ తేజస్సులను గ్రహించి శక్తి స్వరూపిణి గా ఆవిర్భవించి మహిషాసురుడనే రాక్షసుని సంహరించిందని హిమవంతుని కానుకగా సింహ వాహనాన్ని అధిష్టించి రాక్షసగణాలైనా చిక్షుకుడు. చామరుడు. ఉదద్రుడు. బిడాలుడు మొదలైన వారిని దునుమాడినట్లు దేవి మహత్యంలో చెబుతారు అట్టి మహిషాసుర మర్దిని అవతారంలో సర్వాయ-ంతపానిగా క్షేత్ర ప్రస్థాన అధిష్టాన దేవత అమ్మవారిని దర్శించుకుంటే దుర్మార్గం వైపు నుంచి మనలను సన్మార్గం వైపు నడిపిస్తుందని అన్నారు. అన్నమయ్య భజన మండలి సభ్యులచే మరియు భక్తులచే అంగరంగ వైభవంగా గుడిసేవ కార్యక్రమం నిర్వహించినారు పండితులు కార్యక్రమంలో కనకదుర్గసేవా సమాజం సభ్యులు బాచిమంచి కొండయ్య బాచిమంచి చంద్రం అరవిందరెడ్డి జనమంచి లక్ష్మప్ప శర్మ దాస నాగేశ్వరరావు ఉప్పల సత్యం ముక్క సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.



## దుర్గామాత విగ్రహాలకు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి విరాళం

సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 11, (ప్రజాజ్యోతి) :
సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో నెలకొల్పిన దుర్గామాత విగ్రహాల కు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పంపించిన విరాళాలను బిఆర్ఎస్ మండల కన్వీనర్ నర్రి నరసింహ



అందజేశారు. శుక్రవారం నర్రి నరసింహ బిఆర్ఎస్ నాయకులతో కలిసి వివేకానంద యువ కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాతకు పదివేల రూపాయలు, కుమ్మరి వాడ కాలనీలో ఏర్పాటుచేసిన దుర్గామాత విగ్రహానికి 5000 రూపాయలను విరాళంగా శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో వివేకానంద యువకేంద్రం సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు ఎడ్ల సత్తయ్య, రాసాల వెంకటేష్, కుమ్మరివాడ కాలనీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## దేవి నవరాత్రులు సందర్భంగా మహా అన్నదానం

మఠంపల్లి అక్టోబర్ 11 ప్రజా జ్యోతి
దేవి శరన్నవరాత్రి ఉత్సవంలో భాగంగా తొమ్మిదవ రోజు మఠంపల్లి మండలంలోని కొత్త దొనబండ తండా,కాల్వపల్లి తండా గ్రామంలో



ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద దుర్గమ్మ దేవి ఉత్సవా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం అన్నదానం నిర్వహించారు. దుర్గమ్మ దేవికి పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఉత్సవ కమిటీ సభ్యులు,గ్రామ ప్రజలు, యువకులు పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు బానోతు విజయ,ధరావత్ సేవా మాట్లాడుతూ దుర్గమ్మ దేవి నవరాత్రులు సందర్భంగా బతుకమ్మ సంబరాలకు,మహా అన్నదానానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు,మాజీ ఎంపిటిసిలు,మాజీ ఉప సర్పంచ్లు,మాజీ వార్డు సభ్యులు, యువకులు,గ్రామ పెద్దలు,భక్తులు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

## టీచర్లుగా ఎంపికైన అభ్యర్థులను సన్మానించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

నార్కట్ పల్లి అక్టోబర్ 11( ప్రజా జ్యోతి) మండలంలోని బ్రాహ్మణ వెల్లంల గ్రామానికి చెందిన సోమన బోయిన నరేష్, మాండ్ర గ్రామానికి చెందిన వేణు ఇటీవల జరిగిన డీఎస్సీలో టీచర్లుగా ఎంపిక కావడంతో మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డిని వివిధ హొటల్లో కలవడానికి విచ్చేసిన సందర్భంగా అభ్యర్థులని అభినందించి శాలువాతో సన్మానించి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య, గోపాలపల్లి మాజీ సర్పంచ్ గోసుల భద్రాచలం, చౌడంపల్లి మాజీఉపసర్పంచ్ దామెర ఉదయ్ కుమార్. పల్లె నరేందర్ రెడ్డి, బుడిగే స్వామి, సోమనబోయిన లక్ష్మణ్, విశ్వనాథుల గణేష్ పాల్గొన్నారు.



## ముదిగొండ వడ్త్యా తండా లో తుల్జా భవాని మాత విగ్రహ ప్రతిష్టాపన...

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్.

దేవరకొండ అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి )
దేవరకొండ మండల పరిధిలోని ముదిగొండ వడ్త్యా తండా గ్రామంలో నిర్వహించిన తుల్జా భవాని మాత విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ పాల్గొన్నారు.





అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని గ్రామంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ తుల్జా భవాని అమ్మవారి ఆశీస్సులు ఎల్లపుడూ దేవరకొండ నియోజక వర్గ ప్రాంత ప్రజలపై ఉండాలని, సుఖశాంతులతో వర్ధిల్లాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన విభాగ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద యువ కేంద్రం కమిటీ అధ్యక్షునిగా రాపర్తి వెంకటేష్ గౌడ్ ఎన్నిక

సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 11, (ప్రజాజ్యోతి) :
సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని వివేకానంద యువకేంద్రం నూతన కమిటీ అధ్యక్షునిగా రాపర్తి వెంకటేష్ గౌడ్ ఎన్నికయ్యాడు. గత





35 సంవత్సరాల క్రితం గ్రామంలోని యువకులతో ఏర్పాటైన వివేకానంద యువకేంద్రం ప్రతి సంవత్సరం గ్రామంలో వినాయక విగ్రహాల ఏర్పాటు, దుర్గామాత విగ్రహాల ఏర్పాటు తో పాటు పలు సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తూ వస్తున్నారు. శుక్రవారం జరిగిన నూతన కమిటీ ఎన్నికలో మండల కేంద్రానికి చెందిన రాపర్తి వెంకటేష్ గౌడ్ ను అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. ప్రస్తుతం వెంకటేష్ గౌడ్ హైకోర్టులో న్యాయవాదిగా పనిచేస్తున్నారు. ఉపాధ్యక్షులుగా గొల్లూరి యాదగిరి సాగర్, సూరేపల్లి వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా నర్రా ప్రశాంత్ రెడ్డి, సభ్యులుగా రాసాల యాదయ్య, బాకారం నాగరాజు, వంగరి రఘుపతి, పాశం రాము, నీళ్ల లింగ స్వామి గౌడ్, తెలంగాణ బిక్షం, రాపర్తి సురేష్, దోర్నాల శ్రీనివాస్, నీళ్ల శ్రీధర్, ఉప్పాగుల గిరి బాబు, గొల్లూరి శివానంద సాగర్, కడారి వినయ్ యాదవ్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన అధ్యక్షుడు గా ఎన్నికైన రాపర్తి వెంకటేష్ గౌడ్ ను శాలువాతో సత్కరించారు. అనంతరం దుర్గ మాతకు కమిటీ సభ్యులంతా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## జాన్ పహాడ్ గ్రామంలో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం

పాలక వీడు, అక్టోబర్ 11(ప్రజా జ్యోతి ): సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం జాన్ పహాడ్ గ్రామంలో దుర్గా దేవి నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా శుక్రవారం దుర్గా దేవి అమ్మవారు నేడు మహిషాసుర మర్ధిని రూపంలో భక్తులకు



దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారి కి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎన్.వి సుబ్బారావు ఆధ్వర్యంలో అమ్మ వారి కి విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీపీ భూక్యా గోపాల్ నాయక్, జిల్లా నాయకులు మాలోత్ మోతిలాల్ నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెల్లంకొండ విజయలక్ష్మి నరసింహారావు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ దుర్గా దేవి ఆశీస్సులతో మండల ప్రజలందరూ ఆయు ఆరోగ్యాలతో పాడి పంటలతో సుఖ సంతోషాలతో విలసిల్లాలని కోరారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుర్గాదేవి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, పాడి పంటలతో, సుఖ సంతోషాలతో విలసిల్లాలని వారు కోరుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు సైదా నాయక్, మహిళ నాయకురాలు జ్యోతి, ఉమ యూత్ నాయకులు శ్రీకాంత్, సుబ్బు గౌడ్, శేషు, రమేష్ గ్రామ పెద్దలు కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## దోసపాటి లక్ష్మయ్య మృతి బాధాకరం..

### కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

మోతె అక్టోబర్ 11( ప్రజా జ్యోతి ) మోతె మండల కేంద్రంలో బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు దోసపాటి నరేష్ తండ్రి శుక్రవారం తెల్లవారుజామున 4 గంటలకు గుండెపోటుతో మరణించిన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ మండల కేంద్రానికి విచ్చేసి వారి



అంత్యక్రియలో పాల్గొన్నారు. దోసపాటి నరేష్ కుటుంబ సభ్యులను పరామర్శించిన కోదాడ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ నరేష్ తండ్రి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కుమారులు ఎదిగి ప్రయోజకులయ్యే పరిస్థితుల్లో వారి తండ్రి అకాల మరణం చెందడం ఎంతో బాధాకరమని అన్నారు. దోసపాటి నరేష్ తండ్రి అయిన లక్ష్మయ్య ఆత్మకు ఆ భగవంతుడు శాంతిని వారి కుటుంబానికి ఆ భగవంతుడు మనోధైర్యాన్ని కలగజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ రాష్ట్ర సమితి మండల అధ్యక్షులు శీలం సైదులు యాదవ్, మాజీ ఎంపీటీసీ పగడాల వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ ఇండ్ల వెంకటేశం, బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు షేక్ పాషా, ముంత నరేష్, బోడబండ్లగూడెం మాజీ సర్పంచ్ సాయి, జిల్లపల్లి లెనిన్ , జిల్లపల్లి ముత్తయ్య, సాయి, సైదులు, మల్లయ్య, సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# 'బెల్టు' తీసేదెవరు..!

నిడమనూరు,అక్టోబర్11(ప్రజాజ్యోతి): నిబంధనలకు విరుద్ధంగా బెల్టు షాపులు పల్లెలు, పట్టణాలనే తేడా లేకుండా మద్యం ఏరులై పారుతున్నా అటువైపు కన్నెత్తి చూడకుండా ఎక్సైజ్ అధికారులు వ్యవవహరిస్తున్నారని పల్లె ప్రజలంటున్నారు. తాగేందుకు బుక్కెడు నీరు లేని పల్లెలు ఉన్నాయి%ా% కానీ మందు దొరకని పల్లెలు మాత్రం ఒక్కటి లేదు. పల్లెల్లో బెల్ట్ షాపుల దందా జోరుగా సాగుతోంది. పల్లెలు, మారుమూల గ్రామాలు మత్తులో జోగుతున్నాయి. గ్రామాల్లో పుట్టగొడుగుల్లా బెల్ట్ దుకాణాలు వెలుస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా బెల్టు షాపులు ఏర్పాటు చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. అనేకమంది బెల్ట్ షాప్‌లో మద్యం




కొనుగోలు చేసి జేబులు గుల్ల చేసుకుంటున్నారు. అప్పులు చేసి తాగడంతో కుటుంబాలు వీధి పాలవుతున్నాయి.

**-ఎనీ టైం మందు..**

నియోజకవర్గంలోని నిడమనూరు,అనుముల,త్రిపురారం,పెద్దవూర ,తిరుమలగిరి సాగర్ ,గుర్రంపోడు ,మండలాలు ఉన్నాయి. బెల్ట్ షాపులన్ని ఎనీ టైం మందు అనే పద్ధతిలో నడుస్తున్నాయి. మద్యం దుకాణాలు మూసిన తర్వాత తెల్లవారుజామున 2- 3 గంటల వరకు మందుబాబులకు మద్యం దొరుకుతోంది. అర్ధరాత్రి లేదు...అపరాత్రి అనే తేడా లేకుండా అన్ని గ్రామాలు, మండల కేంద్రాల్లో మద్యాన్ని అమ్ముతున్నారు. తలుపు తట్టి పలానా వాడిని వచ్చానంటే ఏ టైంలోనైనా మద్యం ఇస్తున్నారు. వ్యాపారాభివృద్ధి కోసం మద్యం వ్యాపారులు కొత్తదారులను వెతుకుతున్నారు. మండల కేంద్రంలోని వైన్స్ షాపుల నుంచి మద్యం కొనుగోలు చేసి గ్రామాలకు తీసుకువెళ్లి ఒక మద్యం బాటిల్‌పై ఎంఆర్‌పీ రేటు కంటే రూ.40 వరకు అదనంగా వసూలు చేస్తున్నారు. అదేవిధంగా తెల్లవారుజామున గ్రామాల్లో తిరిగి బెల్ట్ షాపులకు మద్యాన్ని డంప్ చేస్తున్నట్లు సమాచారం. ఇదే కాకుండా బెల్ట్ షాప్ నిర్వాహకులకు మద్యం వ్యాపారులు కొత్తగా అప్పులు ఇచ్చి మద్యం అమ్ముతున్నట్లు సమాచారం. అన్ని సంబంధిత అధికారులకు తెలిసినా పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. వ్యాపారుల నుంచి కమీషన్లు తీసుకుని మా జీవితాలతో చెలగాటమాడుతున్నారు.

**-ప్రతి కిరాణా కొట్టులో కూడా..**

గ్రామాల్లో పేరుకు కిరాణా దుకాణాలు నిర్వహిస్తూ లోపల మాత్రం మద్యం వ్యాపారం చేస్తున్నారు. సొంత ఇళ్లలో పెద్ద ఫ్రిడ్జ్ లు ఏర్పాటు చేసుకుని బీర్లు విక్రయిస్తున్నారు. వైన్‌షాపుల యజమానులు ఆటోల ద్వారా మద్యాన్ని ఊరూరా సరఫరా చేస్తున్నారు. తమకు కేటాయించిన గ్రామాలకు నిత్యం ఆటోల ద్వారా పంపించి అమ్ముతున్నారు. మద్యం తాగి చాలామంది ఇళ్ల మధ్యలో గొడవలు పడుతూ అర్ధరాత్రి వరకు నానా రభస చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రతి గ్రామంలో బెల్ట్ షాపుల కారణంగా మద్యం ఏరులై పారుతోంది.

**-ఎమ్మార్పీకి మించి బెల్ట్ షాపుల వారు అదనంగా..**

వైన్ షాపు నిర్వాహకులు ఎమ్మార్పీకి మించి క్వార్టర్ పై, బీర్ బాటిల్ పై రూ.40, హాఫ్ పై రూ 80/- లు,బీర్ పై 50/-రూ.లుఫుల్ బాటిల్ పై రూ.130-140 పెంచి బెల్టు షాపులకు విక్రయిస్తున్నారు. ఎక్సైజ్ శాఖ రూల్స్ ధిక్కరించి వైన్ షాపులో నిర్వాహకులు ఎమ్మార్పీకి మించి బెల్టు షాపులకు మద్యం అమ్ముతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని మద్యం ప్రియులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.వైన్ షాప్ లో ఉ ండే ప్రతి ఒక బ్రాండ్ మద్యం బెల్ట్ షాపుల్లో ఉండటం గమనార్హం. ప్రతి ఒక్క గ్రామంలో గల్లీ గల్లీకి బెల్ట్ షాపులు వెలువడటంతో



ఆంతర్యమేంటో అర్థం కాని పరిస్థితి. పుట్టగొడుగుల్లా బెల్ట్ దుకాణాలు వెలుస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా బెల్టు షాపులు ఏర్పాటు చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. అధిక ధరలే కాకుండా ఖాతా బుక్ పెట్టి వడ్డీ వసూలు కూడా చేస్తున్నారు అని వారి కుటుంబ సభ్యులు వాపోతున్నారు దీనివలన అనేక మంది బెల్ట్ షాపుల్లో మద్యం కొనుగోలు చేసి జేబులు గుల్ల చేసుకుంటున్నారు. అప్పులు చేసి తాగడం తోకాపురాలు వీధుల పాలవుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా స్థాయి ఉన్నత ఆఫీసర్లు గ్రామాల్లో బెల్ట్ షాపుల మూసివేత దిశగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**-పట్టించుకోని అధికారులు..**

గ్రామాల్లో మద్యం అమ్మకాలు సిండికేట్‌గా మారడంతో బెల్టుషాపులు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయి. హొటళ్లు, కిరాణా షాపులు బెల్ట్ షాపులు గా తయారవుతున్నాయి. టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్లు లాభార్జన ధ్యేయంగా గ్రామీణ ప్రాంతాల వారికి విక్రయిస్తున్నారు. మద్యం షాపులను రహదారుల పక్కన నిర్వహించరాదని అధికారికంగా వెల్లడించినప్పటికి నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని నిడమనూరు మండలంలోని ఎర్రబెల్లి ,జంగాలగూడెం,తుమ్మడం, గుంటిపల్లి,వేంపాడు,సోమవారిగూడెం,ముప్పారం, ఊట్కూరు, నందికొండ వారి గూడెం,మారుపాక, వెంకటాపురం వంటి గ్రామాల్లో రోడ్ల పక్కనే దర్జాగా మద్యం విక్రయిస్తున్నా సంబంధిత ఎక్సైజ్ అధికారులు మామూళ్ల మత్తులో ఉండి పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ప్రజల నుంచి వినిపిస్తున్నాయి.

**-నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలి..**

గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహించడం వలన మద్యానికి బానిసైన కుటుంబాలు అప్పుల పాలై రోడ్డున పడుతున్నాయి. చేసిన కష్టమంతా తాగుడికే ధారపోస్తున్నారు. ముఖ్యంగా యువత మద్యానికి ఆకర్షితులవుతున్నారు. గ్రామాల్లో ఎక్కువగా ప్రజల మధ్య అల్లరులు, గొడవలు జరగడానికి మద్యం కారణమవుతోంది. బెల్టుషాపుల నిర్వాహకులపై ఎక్సైజ్ అధికారులు ఎలాంటి చట్టపరమైన చర్యలు తీసుకుంటారో వేచిచుడాలి.

## ఆయుధ పూజలో పాల్గొన్న ఏసిపి రమేష్ కుమార్

తుర్కపల్లి మండలం, అక్టోబర్ 11(ప్రజా జ్యోతి ) తుర్కపల్లి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ నందు దసరా పండుగ సందర్భంగా శుక్రవారం నిర్వహించిన ఆయుధ పూజలో యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట ఏసీపి రమేష్ కుమార్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట రూరల్ సిఐ కొండలరావు ,తుర్కపల్లి ఎస్సై మహమ్మద్ తక్యుద్దీన్ ,ఏ ఎస్ ఐ లు బాల నరసింహా, లతీఫ్, హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుళు పాల్గొన్నారు



## షాషా కంపెనీ యాజమాన్యం కు తొత్తులుగా వ్యవహరిస్తే ఊరుకోం

### తాత్కాలికంగా సర్వే పనుల వాయిదా

రాజపేట అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి)

రాజాపేట మండలం బేగంపేట రెవెన్యూ పరిధిలోని 216 సర్వేనెంబర్ లో గల షాషా ప్రైవేట్ కంపెనీ స్థలం సర్వే



పారదర్శకంగా జరగకపోతే ఆందోళన చేపట్టనున్నట్లు, అనుకూలంగా ప్రవర్తిస్తే ఊరుకోమని రైతులు హెచ్చరించారు. గురువారం బేగంపేట గ్రామంలో సర్వే నంబర్ 216 సర్వే జరుగుతున్న సమయం లో రాజపేట మండల సర్వేయర్ కి ఉన్నంత స్థాయి ఉద్యోగం వచ్చినందున సర్వే తాత్కాలికంగా నిలిపివేశారు. కొత్త సర్వేయర్ వచ్చిన తర్వాత పనులు ప్రారంభమవుతాయి అన్నారు. ఇట్టి సర్వేనెంబర్ లో 530 ఎకరాలు ఉన్నందున సర్వే కు ఎక్కువ సమయం పడుతుందని తెలియజేసారు. మండల తాసిల్దార్, బేగంపేట రైతులకు, షాషా ప్రైవేట్ కంపెనీ వారికి ఈనెల 16వ తేదీన సంబంధించిన పాస్ పుస్తకాలు వెంట తీసుకొని తహసీల్దార్ కార్యాలయం వద్దకు రావాలని ఉత్తర్వులు జారీ చేసారు.

## రాజాపేట లో మహిషాసురమర్ధిని అలంకారంలో దుర్గామాత

రాజాపేట, అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి)

శ్రీ దేవి శరన్నవరాత్రోత్సవములలో భాగంగా శుక్రవారం శ్రీ మహిషాసుర మర్దిని అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచారు. ఈ సందర్భంగా రాజపేట మండల కేంద్రంలోని వివేకానంద పొట్టి శ్రీరాములు విగ్రహాల కూడలి వద్ద రాక్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొలువుతీరిన అమ్మవారికి రాజపేట ఎస్సై నాగుల ఉపేందర్ యాదవ్, రాజపేట మండల జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు ఉప్పల రమేష్ స్వప్న దంపతులు పూజల్లో పాల్గొన్నారు. అమ్మవారి అలంకార విశిష్టతను పూజారి చలివేదుల రాజేశ్వర శర్మ వివరించారు. కుంకుమార్చన గావించి, నామర్చన పూజలు పాల్గొన్నారు. “ఓం శ్రీమాత్రే నమః” మంత్రం జపిస్తూ భక్తులు పూజల్లో పాల్గొన్నారు. పులిహోర పొంగలి ప్రసాదాన్ని నైవేద్యంగా సమర్పించి భక్తులకు తీర్థ ప్రసాదాన్ని అందజేశారు. పూజారి రాజేశ్వర శర్మ భక్తులకు ఆశీర్వచనం చేయగా, రాక్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు పూజలో పాల్గొన్న ఎస్సై నాగుల ఉపేందర్ యాదవ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు ఉప్పల రమేష్ లకు ప్రత్యేక జ్ఞాపిక శాల్వాతో సత్కరించారు. మహాత్మా గాంధీ కూడలి వద్ద ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న నవరాత్రి ఉత్సవాలలో భక్తులు పాల్గొన్నారు.



## గ్రామపంచాయతీ సిబ్బందికి తువ్వాలలు, చీరలు పంపిణీ చేసిన గౌటె లక్ష్మణ్

రాజాపేట, అక్టోబర్11 (ప్రజా జ్యోతి)

రాజాపేట మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ సిబ్బందికి కాంగ్రెస్ నాయకులు, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు గౌటే లక్ష్మణ్ శుక్రవారం తువ్వాలలు ,చీరలను అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా గౌటే లక్ష్మణ్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సిబ్బంది సేవలు వెలకట్టలేనిదని అన్నారు. ఆరోగ్యాన్ని సైతం ఫణంగా పెట్టి గ్రామంలో పారిశుద్ధ్యం పనులు చేస్తూ ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా, గ్రామం పరిశుభ్రంగా ఉండే విధంగా నిత్యం శ్రమిస్తూ ఎనలేని సేవలు చేస్తున్నారని కొనియాడారు. తన వంతు బాధ్యతగా గ్రామపంచాయతీ సిబ్బంది సేవలను గుర్తిస్తూ అభినందనలు తెలుపుతూ సత్కరిస్తున్నట్లు గౌటె లక్ష్మణ్ చెప్పారు. రాబోయే ఎన్నికల్లో నేను సర్పంచ్ గా గెలిచిన చో, వారికి అన్ని విధాలా సహాయం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌటె పద్మ , మిత్రులు తాజా మాజీ సర్పంచ్ ఆడెపు ఈశ్వరమ్మ, ,ఆడేపు శ్రీశైలం దంపతులు, పూసరాజు, వరిమడ్ల కనకయ్య, గౌటె ప్రశాంత్ గౌటె కృష్ణ, గౌటె సతీష్ , గౌటె అరుణ్, చెరుకు శివ,, పుల్లంగారి వంశీ, గొల్లపల్లి సాయి, గ్రామపంచాయతీ సిబ్బంది, రాము గళ్ళ మల్లేష్. సగ్గు యాదగిరి. కోయ కనకయ్య. కుడుదుల నాగరాజు. గద్ద లక్ష్మీనారాయణ. తాళ్లపల్లి సత్తయ్య. సిరిపంగ చంద్రమ్మ. కోయ లక్ష్మి. దేశపాండ దానమ్మ. కోయ రేణుక. కోయ చిత్తారమ్మ. పెద్దల



వరలక్ష్మి. పెద్దల రవి. మెరుగు ఆనందం. గ్రామ పెద్దలు పాల్గొన్నారు. తమ సేవలు, కష్టాన్ని గుర్తించిన గౌటే లక్ష్మణ్ సత్కరించడం పట్ల గ్రామపంచాయతీ సిబ్బంది సంతోషం వ్యక్తం చేసి ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పారు.

## ఎక్సయిజ్ దాడులు.... నిందితులపై కేసులు నమోదు:

### -నాటు సారా, బెల్లం, పటిక స్వాధీనం -ఎక్సైజ్ సీఐ జిన్నా నాగార్జున రెడ్డి

హుజూర్ నగర్, అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి):

హుజూర్ నగర్ నియోజకవర్గం వ్యాప్తంగా నాటు సారా, బెల్లం, పటిక తరలిస్తున్న



వ్యక్తులను పట్టుకొని వారి వద్ద నుండి ఆరు ద్విచక్ర వాహనాలు, 230 కిలోల బెల్లం, 20 కిలోల పటిక, 50 లీటర్ల నాటు సారా లను స్వాధీనం చేసుకున్నామని హుజూర్ నగర్ ఎక్సైజ్ సీఐ జిన్నా నాగార్జున రెడ్డి ప్రకటనలో తెలిపారు. చింతలపాలెం మండలం ఎట్టికుంట తండాకి చెందిన ధరావత్ చంటి, గుగులోతు గోపి లు, మఠంపల్లి మండలం పాత దోనబండ తండాకు చెందిన బాణోతూ పీక , మఠంపల్లి మండలం కాలవపల్లి తండాకు చెందిన బుక్య తేజ, చింతలపాలెం మండలం నక్కగూడెం తండాకు చెందిన రూపవత్ వెంకటేష్, గరిడేపల్లి మండలం శీత్ల తండా కు చెందిన గుగులోతు శ్రీను అనే వ్యక్తుల ద్విచక్ర వాహనాలపై వివిధ ప్రాంతాల నుండి నాటు సారా, బెల్లం, పట్టిక తరలిస్తుండగా వారిని పట్టుకుని వారి వద్ద నుండి 230 కిలోల బెల్లం, 20 కిలోల పట్టిక, 50 లీటర్ల నాటు సారా ను స్వాధీనం చేసుకొని పలువురి నిందితుల వాహనాలను సీజ్ చేసి, వారిపై కేసులు నమోదు చేశామన్నారు. ఈ దాడుల్లో ఎస్సై దివ్య, జగన్, వెన్నెల, సిబ్బంది రుక్మ రెడ్డి, నాగయ్య , జయరాజు, ధనుంజయ్, నాగమణి, నాగరాజు, రవి, బాలు, నవీన్ పాల్గొన్నారు.

## ఉద్యోగుల భవన స్థలాన్ని అప్పగించాలని ఎమ్మెల్యేకు వినతి

నాంపల్లి,అక్టోబర్,11(ప్రజా జ్యోతి):

నాంపల్లి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ సమీపంలో ఆర్ అండ్ బి ప్రధాన రహదారికి అనుసంధానమై ఉన్న ఉద్యోగుల భవన స్థలాన్ని కొంతమంది వ్యక్తులు ఆక్రమించి వ్యాపార సముదాయాన్ని నిర్మిస్తున్నారని,ఉద్యోగులను బెదిరిస్తున్నారని, ఉద్యోగుల భవన స్థలాన్ని ఆక్రమించిన వ్యక్తులపై తగు చర్యలు తీసుకొని ఉద్యోగులకు తగిన న్యాయం చేయాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి శుక్రవారం ఉద్యోగులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగుల సంఘం నాయకులు గేర నర్సింహ మాట్లాడుతూ ప్రస్తుతం ఉద్యోగుల భవన స్థలంలో నిర్మించిన భవనాన్ని ఉద్యోగులకు అప్పగించాలని, అక్రమనదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని వారు కోరారు. ఉద్యోగులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సంబంధిత అధికారులతో మాట్లాడి, తగిన చర్యలు తీసుకొని ఉద్యోగుల భవన స్థలాన్ని కాపాడి వారికి తగిన న్యాయం చేస్తానని, ఎవరు ఎలాంటి బెంగ పెట్టుకోవాల్సిన అవసరం లేదని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తమకు హామీ ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు. ఫిర్యాదు అందజేసిన వారిలో మునుగోడు నియోజకవర్గంలో



ఉపాధ్యాయులు పెరిక నరసింహ,బిక్కమల్ల రాములు, నాంపల్లి సైదులు, ఆంజనేయులు, నరేష్, తదితరులు ఉన్నట్లు వారు పేర్కొన్నారు.

## హలో గౌడన్న - చలో హైదరాబాద్...కరపత్రం ఆవిష్కరణ

గరిడేపల్లి అక్టోబర్ 11(ప్రజా జ్యోతి):

హలో గౌడన్న-చలో హైదరాబాద్ యొక్క కరపత్రాన్ని కల్లు గీత కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా కార్యదర్శి మడ్డి అంజి బాబు ఆవిష్కరించారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కీతవారిగూడెం గ్రామంలో గీతన్నల భవిష్యతకు బాటలు వేసేందుకు ఈ నెల 18 న సుందరయ్య విజ్ఞాన కేంద్రం హైదరాబాద్ నందు నిర్వహించే కార్యక్రమ కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీసీ సంక్షేమ శాఖ,ఎక్సైజ్ శాఖ మంత్రులు,బీసీ కార్పొరేషన్ చైర్మన్ పాల్గొంటున్నారన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 1957 వ సంవత్సరంలో కల్లు గీత కార్మిక సంఘం ఆవిర్భవించి, భూస్వాముల ను ఎదురించి హర్రాజ్ రద్దు చేయించుకుని సొసైటీలను ఏర్పాటు చేశారన్నారు. ఎందరో అమరవీరుల స్ఫూర్తితో కల్లు గీత కార్మిక సంఘం పనిచేస్తుందన్నారు. జనగాం జిల్లాకు పాపన్న పేరు,ట్యాంక్ బండ్ పై



విగ్రహం,పెన్షన్, ఎక్స్ గ్రేషియా పెంపు,560 జీవో నీరాకేఫ్,కాటమయ్య రక్షణ కవచం ఇలా మన పోరాటాల ఫలితంగా ఎన్నో విజయాలు సాధించామని ఇంకా సాధించుకోవలసినవి ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు తుమ్మల సైదయ్య,మండల కార్యదర్శి బొల్లెపల్లి శ్రీనివాస్,సంఘ నాయకులు నర్సింగ్ వెంకటేశ్వర్లు,దొంతగాని లక్ష్మయ్య,తుమ్మల లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాజ్యోతి

శనివారం, 12 అక్టోబర్ 2024

## నర్సింహులగూడెంలో బంగారం చోరి

నిడమనూరు, అక్టోబర్ 11(ప్రజాజ్యోతి): ఇంటికి తాళం వేయడం మరిచిపోయి బతుకమ్మ వద్దకు వెళ్లినసమయంలో గుర్తు తెలియని దుండగులు బంగారం చోరికి పాల్పడిన సంఘటన నిడమనూరు మండలంలోని నర్సింహులగూడెం గ్రామంలో చోటుచేసుకుంది. శుక్రవారం నిడమనూరు ఎస్ఐ గోపాల్ రావు తెలిపిన వివరాల ప్రకారం..గురువారం బతుకమ్మ పండగ కావడంతో నర్సింహులగూడెం గ్రామానికి చెందిన కుంభం దనలక్ష్మీ కుటుంబ సభ్యులతో కలసి గ్రామంలో ఉన్న రామాలయం వద్దకు ఇంటికి తాళం వేయకుండా బతుకమ్మను ఆడడానికి వెళ్లారు. ఇంటికి తాళం వేయలేదని గ్రహించుకోవడంతో తరువాత కొద్దిసేపటికి దనలక్ష్మీ చిన్న అల్లుడు పాశం రేవంత్ రెడ్డి ఇంటికి వెళ్లి తాళం వేసి వచ్చాడు. బతుకమ్మ అనంతరం ఇంటికి వెళ్లారు.మరుసటి రోజు శుక్రవారం ఉదయం తన ఇంటిలో బీరువాలో చూడగా అందులో ఉన్న 3.5 తులాల బంగారం కనబడుటలేదని తాళం వేయకుండా ఉన్న సమయంలోనే గుర్తు తెలియని దుండగులు దొంగతనానికి పాల్పడి ఉండవచ్చని కుంభం దనలక్ష్మీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ గోపాల్ రావు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## దసరా శుభాకాంక్షలు తెలిపిన శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి



నల్గొండ అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి)
దసరా పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు శమిపూజ చేసి జమ్మి ఆకును బంగారంగా భావించితీసుకోవడం పెద్దల ఆశీర్వాదం తీసుకోవడం శుభసూచకంగా భావించే పాలపిట్టను దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తోందన్నారు విజయానికి చిహ్నంగా దసరా పండుగను విజయదశమి పేరుతో పిలుచుకోవడం జరుగుతుందని వివరించారు దసరా రోజున కుటుంబంలోని సభ్యులందరూ ఒకే చోట చేరి సామూహికంగా సంబురాలు జరుపుకోవడం తెలంగాణ ప్రజల ఐక్యతకు నిదర్శనంగా నిలుస్తుందన్నారు అందరికీ సుఖసంతోషాలను ప్రసాదించాలని అమ్మవారిని ప్రార్థిస్తున్నట్లు శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తెలిపారు.

## నిడమనూరు,హాలియలో ముందు రోజే దసరా సందడి..

నిడమనూరు,అక్టోబర్11(ప్రజాజ్యోతి)ః దసరాకు ముందు రోజే నిడమనూరు, హాలియలో పండుగ సందడి నెలకొన్నది.శుక్రవారం సాయంత్రం ప్రధాన కూడలి వద్ద పండుగ సందర్భంగా కొత్త బట్టల కోసం వచ్చిన వారితో రద్దీ ఏర్పడింది. వాహనాల రాకపోకలకు విపరీతమైన ఇబ్బంది నెలకొన్నది. షాపుల ముందు రెండు, మూడు వరుసలలో వాహనాలు పార్కింగ్ చేయడంతో ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది. గంటల తర్వాత రంగంలోకి దిగిన పోలీసులు రద్దీని క్రమబద్ధీకరించే క్రమంలో పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనాల ప్లగ్ లను తీసుకొని మూట కట్టుకుని వెళ్లారు. ఆటోవాలా పై ఎస్ఐ చేయి చేసుకోవడం గమనార్హం. హాలియ ప్రధాన కూడలి వద్ద, మిర్యాలగూడ, సాగర్ రోడ్ ల వైపు ట్రాఫిక్ ఇబ్బందులు వచ్చాయి. పోలీస్ వాహనం సైతం రోడ్ పై కొద్ది సేపు నిలపడంతో వాహదారులు ఇబ్బంది పడాల్సి వచ్చింది. వాహనాల ప్లగ్ లు పోలీసులు తీసుకెళ్లడంలో వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. బట్టల షాపులు మాత్రం దసరా సందడితో కిటకిటలాడాయి.



## వైభవంగా ముగిసిన బతుకమ్మ వేడుకలు

### జిల్లాలో ఉత్సాహంగా సాగిన పూలపండగ
### ఆడిపాడిన ఆడపడచులు..యువత కేరింతలు
### వచ్చే యేడాది రావాలంటూ వేడుకోలు

హైదరాబాద్,అక్టోబర్11 :
తొమ్మది రోజుల పాటు సందడి చేసిన బతుకమ్మ సంబరాలు ముగిసాయి. వచ్చే యేడాది మళ్లీ రావమ్మా అంటూ ఆడపడచులు వీడ్కోలు పలికారు. గురువారం సద్దుల బతుకమ్మతో ఊరూవాడ సందడిగా కొనసాగింది. ఆడపడుచుల వీడ్కోలుతో బతుకమ్మ సాగిపోయింది. తెలంగాణలో ఆడబిడ్డలు తొమ్మిది రోజులపాటు పూల జాతరతో జరుపుకున్న బతుకమ్మ పండుగ సద్దుల బతుకమ్మతో ఘనంగా ముగిసింది. సద్దుల బతుకమ్మ సందర్భంగా పల్లె, పట్నం, ఊరూ, వాడా, తంగేడు, గునుగు పువ్వుల వనాలయ్యాయి. హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్ విద్యుత్ దీపకాంతుల్లో వెలిగిపోయింది. మొత్తంగా సద్దుల బతుకమ్మ పండుగ సంబురంగా ముగిసింది. తెలంగాణ ఇంట ఆడబిడ్డలు తొమ్మిది రోజులపాటు రకరకాలపూలతో ఆనందంగా జరుపుకొన్నారు. చిన్నా, పెద్దా తేడాలేకుండా ఆడబిడ్డలు రామ రామ రామ ఉయ్యాలో.. తొమ్మిది రోజులు ఉయ్యాలో.. అంటూ ఆడిపాడారు. ముప్పై మూడు జిల్లాల తెలంగాణ బిడ్డలకు దీవెనలు ఇస్తూ బతుకమ్మ.. గంగమ్మ ఒడికి చేరింది. పూల సింగిడి సందడి చేసింది.. సద్దుల సంబురం కనులవిందు చేసింది.. ఆడపడుచుల ఆనందం ఆకాశాన్నంటింది.. తొమ్మిదిరోజుల పాటు సంబురంగా జరుపుకున్న బతుకమ్మ వేడుకలను ఆడపడుచులు సంబురంగా జరుపుకున్నారు. ఎంగిలి పూల బతుకమ్మతో మొదలైన బతుకమ్మ సంబురాలు తొమ్మిది రోజుల పాటు



అంగరంగవైభవంగా జరిగాయి. ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులు పెద్ద ఎత్తున బతుకమ్మ వేడుకల్లో పాల్గొని చివరిరోజు ట్యాంక్‌బండ్‌తో సహా, జిల్లాల్లో భారీ బతుకమ్మతో వేడుకలు నిర్వహించుకోగా సద్దుల బతుకమ్మను జిల్లా మహిళా మణులు భారీ బతుకమ్మలతో ఆడిపాడారు. అన్ని గ్రామాల్లో పూలపండగతో మహిళలు సందడి చేశారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆడపడుచులు పెద్ద ఎత్తున బతుకమ్మ కార్యక్రమాల్లో పాల్గొని ఉత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. చివరి రోజు ప్రతీ ఇంటా బతుకమ్మను పేర్చి ఇళ్లవాకిళ్ల ఎదుట బతుకమ్మ పాటలతో ఆడిపాడి చివరికి బతుకమ్మ ఘాట్‌ల వద్ద కూడా చిందేశారు. బతుకమ్మ ఉత్సవంలో చివరిరోజు జిల్లా వ్యాప్తంగా ప్రజాప్రతినిధులు పాల్గొని సందడి చేశారు. ఆడపడుచులతో ఆడిపాడి సంబురంలో పాల్గొన్నారు. గల్లీల నుంచి పట్నం వరకు చిన్నారుల నుంచి పెద్దల వరకు బతుకమ్మ ఉత్సవాలను కనుల పండువగా జరుపుకున్నారు. ప్రభుత్వం బతుకమ్మ ఉత్సవాన్ని అధికారికంగా నిర్వహించడంతో ప్రభుత్వ శాఖల అధికారులు అన్ని కార్యాలయాల్లో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. రోజుకొక శాఖ ఉద్యోగులు కార్యాలయాల్లో బతుకమ్మలు పేర్చి డీజే పాటలతో సందడి చేశారు. సద్దుల బతుకమ్మ సందర్భంగా హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్ విద్యుత్ దీపకాంతుల్లో వెలిగిపోయింది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన బతుకమ్మ ఉత్సవాలు ట్యాంక్‌బండ్ వద్ద సంబరంగా సాగాయి. సాంస్కృతిక కళారూపాలతో, పెద్దఎత్తున డప్పు చప్పుళ్లు, కళాకారుల నృత్యాలతో ట్యాంక్‌బండ్‌వరకు ఊరేగింపు కళాత్మకంగా సాగింది. రాత్రి పొద్దుపోయేవరకు ట్యాంక్‌బండ్‌పై ఆడబిడ్డలు బతుకమ్మ ఆడారు. వరంగల్ నగరంలో సద్దుల బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటాయి. వేల మంది మహిళలు హన్మకొండలోని పద్మాక్షి గుండం, వరంగల్‌లోని రంగసముద్రం వంటి ప్రాంతాల్లో ఆడిపాడారు. కరీంనగర్, సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి, మెదక్, సిద్ది పేట, సంగారెడ్డి, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, మహబూబ్‌నగర్, నిజామాబాద్, కామారెడ్డి, యాదాద్రి భువనగిరి, ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, కుమ్రంభీం ఆసిఫాబాద్, నల్లగొండ, ఖమ్మం, సూర్యాపేట, భద్రాద్రి కొత్తగూడెం, జనగామ, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో సద్దుల పండుగ ఉత్సాహంగా సాగింది. పలు ప్రాంతాల్లో ఉత్తమ పాట, ఆటలకు బహుమతులు ప్రకటించడంతో ఆడిపాడేందుకు యువతులు పోటీపడ్డారు. సిద్దిపేటలో పెద్ద ఎత్తున కోమటి చెరువు వద్ద ఆడిపాడారు.

## దసరా ఉత్సవాలకు బ్రిటిషర్ల ప్రోత్సాహం

### ఆయుధంగా వాడుకున్న రాబర్ట్ క్లైవ్

కోల్‌కతా,అక్టోబర్11 : రాబర్ట్ క్లైవ్ సారథ్యంలోని ఈస్టిండియా కంపెనీ సేన 1757లో జరిగిన ప్లాసీ యుద్ధంలో బెంగాల్ నవాబు సిరాజుద్దౌలాను ఓడించి బెంగాల్‌పై పట్టు సంపాదించింది. భారత్‌లో తొలి విజయానికి ప్రతీకగా దుర్గామాతకు పూజచేసి విజయోత్సవం జరుపుకున్న ఈ ఉత్సవాలు క్రమంగా జాతీయో ద్యమానికి ఊతమయ్యాయి. అంతకుముందు ఇళ్లకే పరిమితమైన ఈ దసరా నవరాత్రులు క్రమంగా సామాజిక రూపం దాల్చటం కీలక పరిణామం. ఈస్టిండియా రాకతో బెంగాల్‌లో కీలకభూమిక పోషించిన జమిందార్లు, సంపన్నులు తమ ఆధిపత్యాన్ని, ప్రభుత్వంలో పట్టును, దర్పాన్ని చాటడానికి ఈ ఉత్సవాలను వేదికలుగా చేసుకున్నారు. తమ అధికారానికి కూడా ఈ ఉత్సవాలు దోహదం చేస్తుండటంతో ఈస్టిండియా కంపెనీ అధికారులూ ప్రోత్సహించారు. గవర్నర్ జనరల్ లార్డ్ వెస్లీ కాళీమాతకు గౌరవ ప్రదంగా తొమ్మిది తుపాకుల శాల్యూట్‌ను ప్రవేశపెట్టారు. అలా జమిందార్ల పర్యవేక్షణలో సాగిన దుర్గాపూజ జాతీయోద్యమం ప్రభావంతో సామాన్య ప్రజల ఉద్యమంగా మారింది. 1919లో జమిందార్లకు సంబంధం లేకుండా సామాన్య ప్రజానీకం దుర్గాపూజ నిర్వహించింది. దీన్ని బరోయారి (12 మందితో చేసిన) పూజ అంటారు. బాగ్‌బజార్‌లో సర్వజనపూజ మొదలైంది. వీటిలో క్రమంగా జాతీయోద్యమ నాయకులు, విప్లవనాయకులు కూడా ప్రవేశించారు. 1930లో కోల్‌కతా మేయర్‌గా ఉన్న నేతాజీ సుభాష్ చంద్రబోస్ సర్వజన పూజను ముందుండి నడిపించారు. జాతీయోద్యమ ప్రచారానికి, స్వదేశీ వస్తువుల ప్రోత్సాహానికి ఈ ఉత్సవాలు వేదికగా మారాయి.

## మండలంలో ఎక్సైజ్ శాఖ దాడులు

### పది లీటర్లు సారా స్వాధీనం

గరిడేపల్లి అక్టోబర్ 11(ప్రజా జ్యోతి):
దాడులో పది లీటర్లు సారా స్వాధీనం చేస్తున్నట్లు ఎక్సైజ్ శాఖ సీఐ నాగార్జున రెడ్డి తెలిపారు.శుక్రవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం శీత్ల తండాకు



చెందిన గుగులోతు శ్రీను అనే వ్యక్తి తన ద్విచక్ర వాహనం పై పది లీటర్ల సారా తరలిస్తుండగా కల్మల్ చెరువు వద్ద పట్టుకొని సీజ్ చేసి కేసు నమోదు చేశామన్నారు.ఈ దాడుల్లో ఎస్ఐ వెన్నెల, సిబ్బంది పాల్గొన్నారు.

## సూర్యాపేట నియోజకవర్గ ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు.

### మాజీమంత్రి,సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి.

సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 11(ప్రజాజ్యోతి):
విజయదశమి పర్వదినం సందర్భంగా సూర్యాపేట నియోజకవర్గ ప్రజలకు మాజీమంత్రి,సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి దసరా శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలందరికి అన్నింటా శుభం చేకూరాలని వేడుకున్నారు.లోక కంఠకుడైన మహిషాసురుడిని జగన్మాత సంహరించినందుకు,దుష్ట శక్తులపై దైవశక్తుల విజయానికి ప్రతీకగా ఈ పండుగ జరుపుకుంటున్నామని వివరించారు.



చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక విజయదశమి అని,ఎప్పటికైనా మంచిదే అంతిమ విజయమని మానవాళికి చాటి చెప్పిందని ఆయన తెలిపారు.దసరా పండుగలో మన సాంప్రదాయం,సంస్కృతితో పాటూ ఆత్మీయత ఉందన్నారు.జగన్మాత ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలంతా సుఖశాంతులతో,సిరి సంపదలతో తులతూగాలని కోరుకుంటున్నట్టు తెలిపారు.ప్రతి ఒక్క కుటుంబానికి విజయాలు కలిగేలా దుర్గామాత దీవెనలు,ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షిస్తున్నట్టు తెలిపారు.

## సాగర్ నియోజకవర్గ ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు

హాలియా,అక్టోబర్11(ప్రజా జ్యోతి) :
తెలంగాణ సాంస్కృతిక జీవన విధానంలో దసరా పండుగకు ప్రత్యేక స్థానం ఉందని నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. విజయానికి చిహ్నంగా దసరా పండుగను విజయదశమి పేరుతో దేశవ్యాప్తంగా జరుపుకుంటారని తెలిపారు.దసరా రోజున కుటుంబంలోని సభ్యులందరూ ఒకచోట చేరి సామూహికంగా సంబురాలు జరుపుకోవడం తెలంగాణ సబ్బండ వర్గాల ఐక్యతకు నిదర్శనంగా నిలుస్తుందన్నారు.శమీపూజ చేసి జమ్మి ఆకును బంగారంగా భావించి అలాయ్ బలాయ్ తీసుకోవడం.. పెద్దల ఆశీర్వాదం తీసుకోవడం.. శుభ సూచకముగా భావించే పాలాపిట్టను దర్శించుకోవడం తెలంగాణ ప్రాంతానికి ప్రత్యేకమని ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి గుర్తు చేశారు. నాగార్జునసాగర్ నియోజకవర్గానికి నిత్య విజయాలు కలగాలని ప్రజలందరికీ సుఖసంతోషాలను ప్రసాదించాలని జైవీర్ రెడ్డి దుర్గామాతను ప్రార్థించారు.

